

# అత్త లేని కోడలు

కాశీనాథ్ & కాశీనాథ్

అవధాని మామయ్య వచ్చాడమ్మా, అంటూ వచ్చాడు శర్మ "ఏడీ" అంటూ వంటింట్లోంచి సంబరంగా వచ్చింది కమల హాలులో అత్తగారు సీతమ్మ వత్తులు చేస్తోంది ఆవధాని అప్పుడే లోపలికి అడుగు పెడుతున్నాడు "బావున్నారా" అంటూ పలకరించింది కమల అత్తగారు సీతమ్మ "ఆ- బావున్నాను మీరు బావున్నారా" అన్నాడు అవధాని "ఏం బాగులెండి" అని తన అనారోగ్యం గురించి చెప్పబోతూ ఉంటే కమల భర్త సోమయాజులు వచ్చాడు "ఏమిటి బావగారూ విశేషాలు?" అంటూ కబుర్లు మొదలు పెట్టాడు అవధాని

కమలమ్మ కాఫీ కాచడానికి లోపలికి వెళ్ళింది సీతమ్మ వత్తులు పెట్టెలో పెట్టడానికి లోపలికి వెళ్ళింది

ఈ మధ్య సోమయాజులు గారు ఎవరికి చెప్పినా కొడుకు శర్మ ఇంజనీరింగు సీటు విషయమే, శర్మ ఫస్టు క్లాసులో పాసయ్యాడు. గ్రూపులో తొంభయి రెండు శాతం మార్కులు వచ్చాయి "మన రోజుల్లో నూటికి డెభ్భయి మార్కులు వస్తే మేధావి అనేవారు. ఇప్పుడు తొంభయి రెండు వస్తే ఇంజనీరింగు సీటు రాదట డొనేషన్ కాలేజీలో చేర్పించే శక్తి మనకి లేదు తెలివి తేటలంటే ఉన్నాయి గాని వేల కొద్దీ డబ్బు గుమ్మరించాలంటే నా దగ్గరెక్కడుందీ?" అంటున్నారు సోమయాజులు

సీతమ్మ లోపలికి పోయి కాసేపు నడుం వాల్చింది మగతగా ఒక అరగంట నిద్ర పట్టింది. తర్వాత మెలకువ వచ్చింది ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది, సోమయాజులు, శర్మ ఉన్నట్టు లేరు అవధాని, కమల గొంతులు వినపడుతున్నాయి

"ఎలాగేనా అత్తలేని కోడలు ఉత్తమురాలు అంటాను నేను" అంటు

న్నాడు అవధాని.

"ఉష్ మీ అత్తగారు వింటే చంపే స్తుంది" అంటోంది కమల.

సీతమ్మ కోపంతో పాటు కళ్ళలో నీళ్లు తిరిగినాయి, "చివరికి ఎంతమాట పడవలసి వచ్చింది?" అనుకుంది బాధగా తనకి తెలిసి తన కోడల్ని తక్కువగా చూసింది ఎప్పుడూ లేదు' ఇప్పుడు అన్నాచెల్లెళ్ళిద్దరూ కలిసి ఆడి పోసుకుంటున్నారు కమల కూడా తనని బాగానే చూస్తోంది ఇప్పుడు పుటింటి వాళ్ళను చూడగానే ఒళ్లు తెలియడం లేదు ఈవిడకి

అవధాని బయటికి వెళ్ళాక కోడలిని పట్టుకొని దులిపేసింది 'ఏమిటమ్మా అంత విరగబాటు? నేను ఏ కాశీయో వెళ్ళిపోతే హాయిగా ఉందువుగానిలే నీకు ఎప్పుడయినా పని చెప్పానా? చెయ్యక పోతే మాట అన్నానా? ఏదో నా మానాన నేనుంటే నా మీద అంత కక్ష దేనికి?' అంటూ

కమల మారుమాట్లాడలేక పోయింది "మీర నేది దేని గురించి?' అని అడిగే ధైర్యం లేదు సాయంత్రం అవధాని అన్నయ్యలో చెప్పుకుంది

అవధాని నేరుగా సీతమ్మ గదిల్లోకి వెళ్లాడు " అదికాదండి నేను మీగురించి ఏ మాట అనలేదు సందర్భం తెలియ కుండా మీరు పొరపాటు పడ్డారు, శర్మకు ఇంజనీరింగులో సీటు రాలేదని బావగారు చెప్పారు. ఆ విషయమే కమ లతో ప్రస్తావిస్తూ "అత్తలేని కోడలు ఉత్తమురాలు" అన్నాను అన్నాడు

"దానికి దీనికి ఏమిటి సంబంధం? నా దగ్గర ఈ కుంటి సమాధానం పనికి రాదు" అంది సీతమ్మ రోషంగా

"అన్నీ తెలిసిన వారు, ఈ రోజుల్లో తెలివైనవాడు పై చదువు చదువుకోవా లంటే కూడా విపరీతంగా డబ్బు అడిగే దౌర్భాగ్యపు స్థితి ఉంది. నిక్షేపంలా కాలేజీ ఫస్టు వచ్చి నూటికి తొంభయి రెండు మార్కులు తెచ్చుకున్న శర్మకి ఇంజనీరింగు సీటు రాకపోతూ ఉంటేను బాధకొద్ది ఆ మాట అన్నా అత్త అంటే లక్ష్మీదేవి కోడలు అంటే సర స్వతి ఏనాడు ఫీజులు, డొనేషన్లు వసూలు చెయ్యకుండా చెప్పే చదువే ఉత్తమం అన్నాను'' అన్నాడు అవ ధాని

సీతమ్మకి విషయం అర్థమైంది కోడలు మొహం చూడలేక పోయింది తల వంచుకునే పొరపాటున కోపడ్డా నమ్మా ఏమీ అనుకోకు" అంది హృద యపూర్వకంగా "ఫరవాలేదు రెండీ అభిమానం ఉన్న చోటే కోపాలు ఉంటాయి అంది కమల తృప్తిగా. ★